ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 03.10.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. **1.** పశుపోషణ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊతం ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయి వ్యవస్థను అభివృద్ధి చేస్తోందని కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి అమిత్ షా తెలిపారు.

2. **2.** చిన్నారుల భద్రత దేశ నిర్మాణంలో అత్యంత కీలకమైన భాగమని కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ అన్నారు.

3. వాయుసేనలోని దాదాపు ప్రతి రంగంలో ఏఐ వినియోగం పెరుగుతోందని భారత వాయుసేన చీఫ్ ఎయిర్ మార్షల్ ఏపీ సింగ్ అన్నారు.

4. జపాన్‌లో జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత క్రీడాకారులు అద్భుత ప్రతిభను కనబరిచి ఈరోజు ఐదు స్వర్ణాలు, రెండు రజతాలు, రెండు కాంస్య పతకాలు సాధించారు.

**AMIT SHAH BHOPAL**

పశుపోషణ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊతం ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయి వ్యవస్థను అభివృద్ధి చేస్తోందని కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి అమిత్ షా తెలిపారు. భోపాల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి గోపాలక సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ, ఆవు పేడతో బయోగ్యాస్, సేంద్రియ ఎరువుల తయారీ నుంచి పాల ఉత్పత్తుల ప్రాసెసింగ్, మార్కెట్ సదుపాయం కల్పించడం వరకు పశుపోషణ రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. సహకార మంత్రిత్వ శాఖ ఏర్పాటు వల్ల పశుపోషకులు ఎక్కువగా లబ్ధి పొందుతారని అన్నారు. క్రిమినల్ జస్టిస్ సంస్కరణలపై మాట్లాడుతూ... భారతీయ న్యాయ సంహిత పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చిన తర్వాత దేశ న్యాయ వ్యవస్థ ప్రపంచంలోనే అత్యంత ఆధునికంగా మారుతుందని, FIR నమోదు నుంచి సుప్రీంకోర్టు వరకు కేసుల పరిష్కారం మూడు సంవత్సరాల్లో పూర్తయ్యేలా వ్యవస్థ మారుతుందని తెలిపారు.

**NSD**

**HYDERABAD- MEGHWAL CHILD SAFTEY**

చిన్నారుల భద్రత దేశ నిర్మాణంలో అత్యంత కీలక మని కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన 'నాల్సా' దక్షిణ మండల ప్రాంతీయ సదస్సు 2026లో మంత్రి మాట్లాడుతూ... డిజిటల్ యుగంలో పిల్లలు ఎదుర్కొంటున్న సైబర్ వేధింపులు , పిల్లల లైంగిక వేధింపుల దృశ్యాలు , డీప్‌ఫేక్స్ వంటి ముప్పులను అరికట్టేందుకు న్యాయ సహాయ వ్యవస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. బాధితులకు సులభంగా న్యాయం అందేలా చైల్డ్ హెల్ప్ లైన్ 1098, టెలీ-లా, ఈ-కోర్టుల ప్రాజెక్టుల ద్వారా ప్రక్రియను సరళీకృతం చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సేవలను కొనియాడుతూ ... 'న్యాయ రథం' మొబైల్ లోక్ అదాలత్ వాహనాన్ని అభినందించారు.

NSD

**HARIVANSH-TANZANIA DELEGATION**

రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నేతృత్వంలోని భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందం టాంజానియాకు బయలుదేరింది. ఈ నెల 5 నుంచి 9 వరకు జరగనున్న ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ 153వ అసెంబ్లీలో ఈ బృందం పాల్గొంటుంది. సమకాలీన ప్రపంచ సమస్యలపై జరిగే చర్చల్లో భారత ప్రతినిధులు పాల్గొని, ఆయా అంశాలపై భారత్ దృక్పథాన్ని వెల్లడించనున్నారు. హరివంశ్, గవర్నింగ్ కౌన్సిల్, జనరల్ డిబేట్, అత్యవసర అంశంపై చర్చతో పాటు IPU అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థులతో జరిగే సమావేశంలో పాల్గొంటారు. ప్రజాస్వామ్యం, మానవ హక్కులు, శాంతి, అంతర్జాతీయ భద్రత, సుస్థిర అభివృద్ధి, మహిళల భాగస్వామ్యం, సైన్స్ అండ్ టెక్నాలజీతో పాటు ఉగ్రవాద నిరోధం, కీలక ఖనిజాలు, కృత్రిమ మేధస్సు, భవిష్యత్ పనులు, సముద్ర భద్రత, వాతావరణ మార్పులు, పర్వతాలు, సముద్ర పర్యావరణ వ్యవస్థల పరిరక్షణ వంటి అంశాలపై ప్రతినిధులు చర్చించనున్నారు.

**NSD**

**MEA - OMAN EMBASSY**

హోర్ముజ్ జలసంధిలో ప్రాజెక్టైల్ దాడికి గురైన కువైట్‌కు చెందిన ట్యాంకర్ 'ఎంటీ కజిమా III'లో ఉన్న ఐదుగురు భారతీయులను సురక్షితంగా ఒడ్డుకు తరలించినట్లు రాయబార కార్యాలయం సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. ఒమన్‌లోని భారత రాయబార కార్యాలయం సమన్వయంతో ఈ రక్షణ

చర్యలు చేపట్టినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ చర్యల్లో సహకరించిన ఒమన్ అధికారులకు రాయబార కార్యాలయం కృతజ్ఞతలు తెలిపింది. విదేశాల్లో పనిచేస్తున్న భారతీయ నావికుల భద్రత, రక్షణ, సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

**NSD**

**GOYAL ECONOMY CHICAGO**

భారత్ ప్రపంచంలోని 75 నుంచి 80 శాతం ఆర్థిక వ్యవస్థలతో స్వేచ్ఛా వాణిజ్య సంబంధాలు ఏర్పరచుకునేలా కొత్త వాణిజ్య నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేస్తోందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. చికాగోలో యూఎస్ ఇండియన్ కమ్యూనిటీ ఫౌండేషన్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవలి సంవత్సరాల్లో భారత్ అనేక దేశాలతో వాణిజ్య చర్చలను గణనీయంగా విస్తరించిందని, మరికొన్ని దేశాలతో చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ వాణిజ్య సంబంధాల విస్తరణతో భారత్‌లో కార్యకలాపాలు నిర్వహించే కంపెనీలకు, పెద్ద అంతర్జాతీయ మార్కెట్ అందుబాటులోకి వస్తుందని అన్నారు. 2014 కు ముందు సుమారు 10 ట్రిలియన్ డాలర్ల జీడీపీ కలిగిన ఆర్థిక వ్యవస్థలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కలిగి ఉన్న భారత్, గత నాలుగు నుంచి నాలుగున్నరేళ్లలో 31 అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల కోసం ముందుకు వెళ్లిందని పేర్కొన్నారు. ఈ దేశాల మొత్తం ఆర్థిక వ్యవస్థల విలువ సుమారు 60 ట్రిలియన్ డాలర్లుగా ఉందన్నారు.

**NSD**

**NEW- SHAH NAVPREET SINGH**

డ్రగ్స్ అక్రమ రవాణాకు పాల్పడుతున్న నిందితుడు నవ్‌ప్రీత్ సింగ్‌ను టర్కీ నుంచి భారత్‌కు తీసుకొచ్చినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. నవ్‌ప్రీత్ సింగ్ 'నయాబ్ విర్క్' అనే నకిలీ గుర్తింపుతో టర్కీ పౌరసత్వం పొంది, అఫ్గానిస్థాన్ నుంచి హెరాయిన్, మెథాంఫెటమైన్ వంటి మాదకద్రవ్యాలను భారత్‌కు అక్రమంగా తరలించేవాడని, అతని అసలు గుర్తింపును దర్యాప్తు సంస్థలు గుర్తించి, టర్కీ నుంచి భారత్‌కు తీసుకొచ్చాయని తెలిపారు. డ్రగ్స్ అక్రమ రవాణా సహా పలు నేరాలకు సంబంధించిన కేసుల్లో అతడిని జైలుకు పంపినట్లు తెలిపారు. పరారీలో ఉన్న నిందితులను విదేశాల నుంచి భారత్‌కు తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సమన్వయంతో చర్యలు చేపట్టిందని, 2019 నుంచి

ఈ ఏడాది ఆగస్టు వరకు 36 దేశాల నుంచి 288 మంది పరారైన నిందితులను భారత్‌కు తీసుకొచ్చినట్లు తెలిపారు. అంతర్జాతీయ సంప్రదింపులు, సంస్థల మధ్య సమన్వయం, దౌత్యపరమైన చర్యలతో పరారైన నిందితులను తిరిగి తీసుకొస్తున్నామని, 2029 డిసెంబర్ నాటికి దేశంలోని ప్రతి నార్కో కార్టెల్‌ను నిర్మూలించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అమిత్ షా అన్నారు.

**NSD**

**AP SINGH - CHIEF**

ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితులు కొనసాగుతున్న వేళ, మందుగుండు సామగ్రి, యుద్ధ విమానాలు, ఆపరేటింగ్ వ్యవస్థలు, సరఫరా మార్గాల కొరతను పలు దేశాలు ఎదుర్కొంటున్నాయని, ఈ పరిస్థితుల్లో స్వయం సమృద్ధి సాధించడం భారత్‌కు అత్యవసరమని భారత్ వాయుసేన చీఫ్ ఎయిర్ మార్షల్ ఏపీ సింగ్ అన్నారు. 94వ వాయుసేన దినోత్సవానికి ముందు న్యూఢిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రక్షణ రంగంలో స్వయం సమృద్ధి కోసం వాయుసేన ఇప్పటికే గణనీయమైన కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి ప్రస్తావిస్తూ, వాయుసేనలోని దాదాపు ప్రతి రంగంలో ఏఐ వినియోగం పెరుగుతోందని, ఏఐ సహాయంతో పనిచేసే బలగంగా మారుతున్నప్పటికీ, కీలక నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో మానవ ప్రమేయం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**బైట్ ... ఏపి సింగ్, వాయుసేన చీఫ్**

**NSD**

**MANN KI BAAT- 12 YEARS**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించే నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 12 ఏళ్లు పూర్తి చేసుకుంది. 2014లో విజయదశమి సందర్భంగా ప్రారంభమైన తొలి 'మన్ కీ బాత్' కార్యక్రమం, ఇటీవల 138వ సంచిక పూర్తి చేసుకుంది. గత 12 ఏళ్లుగా దేశవ్యాప్తంగా జరుగుతున్న సానుకూల మార్పులను ప్రజలకు పరిచయం చేయడంతో పాటు, దేశ అభివృద్ధిలో పౌరులు చురుగ్గా భాగస్వాములు కావడానికి 'మన్ కీ బాత్' వేదికగా నిలుస్తోంది. ఈ నెలవారీ కార్యక్రమంలో విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణ, ఆవిష్కరణలు, సామాజిక సేవ వంటి రంగాల్లో మార్పు తీసుకొస్తున్న, దేశవ్యాప్తంగా ఉన్న వ్యక్తుల స్ఫూర్తిదాయక కథలను ప్రధానమంత్రి పంచుకుంటారు. 'మన్ కీ బాత్' ఆకాశవాణి, దూరదర్శన్ నెట్‌వర్క్‌లలో ప్రసారమవుతోంది. AIR న్యూస్ వెబ్‌సైట్, న్యూస్ ఆన్‌ఎయిర్ మొబైల్ యాప్‌లో కూడా ఈ

కార్యక్రమాన్ని వినవచ్చు. ఏఐఆర్ న్యూస్, డీడీ న్యూస్, ప్రధానమంత్రి కార్యాలయం, సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన యూట్యూబ్ ఛానళ్లలోనూ ప్రత్యక్ష ప్రసారం చేస్తారు.

**NSD**

**ASIAN GAMES - WRESTLING GOLD**

జపాన్‌లో జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత క్రీడాకారులు అద్భుత ప్రతిభను కనబరిచి ఈరోజు ఐదు స్వర్ణాలు , రెండు రజతాలు , రెండు కాంస్య పతకాలు సాధించారు. పురుషుల హాకీ ఫైనల్‌లో భారత్ 5-1 గోల్స్ తేడాతో మలేషియాను ఓడించి బంగారు పతకాన్ని సాధించి, 2028 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్ కు నేరుగా అర్హత సాధించింది. పురుషుల టీ 20 క్రికెట్ ఫైనల్లో పాకిస్థాన్‌ను ఓడించి భారత్ స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఇక రెజ్లింగ్‌లో భారత రెజ్లర్ అమన్ సెహ్రావత్ 57 కేజీల విభాగంలో ఉత్తర కొరియా రెజ్లర్‌పై 11-7 తేడాతో విజయం సాధించి పసిడి పతకాన్ని సాధించారు. ఈ విజయాలతో భారత్ మొత్తం 21 స్వర్ణాలు, 27 రజతాలు, 37 కాంస్యాలతో కలిపి 85 పతకాలతో పట్టికలో నాలుగో స్థానానికి చేరుకుంది.

**NSD**

**CRICKET - IND vs WI – SCORE**

ముల్లన్‌పూర్‌లో వెస్టిండీస్‌తో జరుగుతున్న మూడో , చివరి వన్డే మ్యాచ్‌లో భారత జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 351 పరుగుల భారీ స్కోరు సాధించింది. తొలు త బ్యాటింగ్ చే పట్టిన భారత జట్టులో కె.ఎల్. రాహుల్ 87 బంతుల్లో 129 పరుగులతో నాటౌట్‌గా నిలవగా, రోహిత్ శర్మ 92, రుతురాజ్ గైక్వాడ్ 57 పరుగులు చేశారు. మూడు వన్డేల ఈ సిరీస్‌ను భారత్ ఇప్పటికే 2-0 తేడాతో కైవసం చేసుకోగా, ఈ మ్యాచ్‌లోనూ గెలిచి క్లీన్‌స్వీప్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

**NSD**

**DAY- IMD WEATHER**

అరుణాచల్‌ప్రదేశ్‌లో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే 24 గంటల్లో పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, గుజరాత్‌లోని చాలా ప్రాంతాలు, మధ్యప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, బీహార్‌లోని కొన్ని ప్రాంతాలు, ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర నుంచి నైరుతి రుతుపవనాలు మరింతగా వెనక్కి వెళ్లేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉంటాయని తెలిపింది. **NSD**

**AMIT SHAH BHOPAL**

Union Home and Cooperation Minister Amit Shah has said that the Narendra Modi government is developing a complete ecosystem around cattle rearing, from converting cow dung into biogas and organic fertiliser to processing dairy products and providing market access, to give a new boost to the rural economy. Addressing the state-level Gau Palak Sammelan in Bhopal today, Mr Shah said cattle rearers would be among those benefiting the most from the formation of the Ministry of Cooperation. On criminal justice reforms, Mr Shah said that once the Bharatiya Nyaya Sanhita is fully implemented, India's criminal justice system will become the most modern in the world. He said that after full implementation of the BNS, cases could be disposed of within three years, from the registration of an FIR to the Supreme Court.

**RR/NET/1352**

**NEW- SHAH NAVPREET SINGH**

The government has successfully brought back the hardened narco-trafficking kingpin Navpreet Singh from Türkiye. Sharing this achievement of the country’s enforcement agencies, Mr Shah said that Navpreet Singh used to smuggle heroin and methamphetamine to India from Afghanistan by obtaining Turkish citizenship under the fake identity of Navab Virk. He added that the agencies tracked him down, ripping apart veil after veil to unmask his true identity, and secured his deportation. The Home Minister said that Navpreet Singh has been put behind bars in connection with multiple cases involving drug trafficking and other crimes. Mr Shah said that the central government has launched a coordinated campaign to bring back fugitives. He added that from 2019 till august, this year, a total of 288 fugitives from 36 countries have been brought back to India. The Home Minister said that the government has made the extradition of fugitives a national priority, noting that previous governments lacked the political will to bring back fugitives. Mr Shah emphasised a three-pronged strategy against fugitives that is global outreach, strong coordination, and smart diplomacy.Congratulating all the agencies for this success, he said that the government is committed to destroying every narco-cartel before December 2029.

**SHIVANG/SAKLEN/ 1250 HRS**

**GOYAL ECONOMY CHICAGO**

Commerce and Industry Minister Piyush Goyal has said, India is building a network of free trade relationships that could eventually cover nearly 75 to 80 per cent of the world's economies. Addressing an event organised by the US

Indian Community Foundation in Chicago, Mr Goyal said India has significantly expanded its trade negotiations in recent years, with several more talks underway. He said, the growing network would give companies operating from India access to a much larger international market. Mr Goyal said that before 2014, India had free trade agreements with economies representing around 10 trillion dollars in GDP. Over the last four to four-and-a-half years, India has decided to pursue free trade agreements with 31 developed and developing countries, covering economies worth around 60 trillion dollars in GDP. He said another six to eight negotiations are currently underway with economies representing around 15 trillion dollars. Mr Goyal said the expanding trade network would help India integrate more deeply into global supply chains and create greater opportunities for businesses producing goods and services in the country. He also asked Indian-American entrepreneurs to participate in this expansion.

**RR/IANS/1224**

**HARIVANSH-TANZANIA DELEGATION**

An Indian Parliamentary Delegation, led by the Deputy Chairman of Rajya Sabha, Harivansh, has departed for Tanzania, to participate in the 153rd Assembly of the Inter-Parliamentary Union (IPU) and related meetings being held from $5^{th}$ to 9th this month. The delegation will participate in a wide range of meetings, panel discussions and workshops on issues of contemporary global relevance, and articulate India's perspectives on these matters. Mr Harivansh will participate in the Governing Council, the General Debate, the debate on the emergency item and the hearing with candidates for the position of IPU President. Members of the Indian delegation will participate in discussions on democracy and human rights, peace and international security, sustainable development, women's participation, science and technology. It will also elaborate on counter-terrorism, mental health, critical minerals, artificial intelligence and the future of work, maritime security, climate change and protection of mountain and ocean ecosystems, among other subjects.

**SAKLEN/1419 HRS**

**AP SINGH - CHIEF**

Indian Air Force Chief, Air Marshal AP Singh today said that in a time of global conflict where every country is running on a low stockpile of ammunition,aircraft, operating systems, and constrained logistics lines, self-reliance is an essential requirement of today. The Air Chief made these remarks while addressing a press conference in New Delhi ahead of the 94th Air Force Day. Mr Singh said

that a lot of effort has been put into achieving self-reliance. Talking about Artificial Intelligence, the Air Chief said that AI is entering into every field of the Indian Air Force today. He added, it is an AI-augmented force where AI assists, but the human remains in the decision making chain.

**BYTE-A P Singh**

He said that Indian Air Force does not plan to create a separate drone force,stressing that drones and loitering munitions will be integrated with other weapons and operational systems. Mr Singh said that different weapon systems cannot be operated separately and need to be integrated for desired operational effect. He said that drones are not revolutionary for the IAF, but are part of its evolutionary growth.

**BYTE-A P Singh**

**SHIVANG/SAKLEN/RISHU/ 1409 HRS**

**MEA - OMAN EMBASSY**

The Embassy of India in Oman coordinated rescue of five Indian nationals on board the Kuwait-flagged tanker MT Kazimah III, struck by a projectile in the Strait of Hormuz. In a social media post, it said that all five Indian nationals have been shifted ashore safely. The Embassy thanked Omani authorities for their continued support and assistance. External Affairs Ministry said, it remains committed to the safety, security and welfare of Indian seafarers abroad.

**Suparna/1609 hrs**

**ASIAN GAMES**

India have won five gold, two silver and two bronze medals at the Asian Games in Japan today. In Hockey, India thrashed Malaysia 5-1 to defend their men's gold and the triumph also secured them a direct qualification for the 2028 Los Angeles Olympics. In Men's Cricket, India won the gold defeating arch-rivals Pakistan in the T20 final. Indian wrestler Aman Sehrawat clinched the men’s 57kg gold after edging out North Korea's world champion Chong Song Han 11-7 in a fierce final. With these impressive performances, India has climbed to fourth position in the overall medal standings. The country’s medal tally has risen to 85, including 21 gold, 27 silver and 37 bronze medals.

**MANN KI BAAT- 12 YEARS**

Prime Minister Narendra Modi’s monthly radio programme, ‘Mann Ki Baat’, completed 12 years today. The first episode of the programme was broadcast on

this day in 2014, on the occasion of Vijayadashami. The 138th episode of Mann Ki Baat was broadcast recently. Over the past 12 years, Mann Ki Baat has provided a unique platform to highlight the positive transformation taking place across the country and to encourage citizens to participate actively in India's development journey. Through the monthly programme, the Prime Minister shares inspiring stories of people from across the country who are making a difference in areas including education, healthcare, environmental conservation, innovation and social service. Mann Ki Baat is broadcast across the Akashvani and Doordarshan networks, and is also available on the AIR News website and the Newsonair mobile app. The programme is also live-streamed on the YouTube channels of AIR News, DD News, the PMO and the Ministry of Information and Broadcasting.

**SAKLEN/1240HRS**

**DAY- IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Arunachal Pradesh for the day. IMD has also said that conditions are likely to become favourable for further withdrawal of southwest monsoon from remaining parts of Punjab, Haryana, Rajasthan, Uttar Pradesh, most parts of Gujarat, Madhya Pradesh, Jammu and Kashmir, Himachal Pradesh, Uttarakhand, some parts of Bihar, Jharkhand, Chhattisgarh, and Maharashtra during the next 24 hours. The weather agency said that thunderstorms accompanied with lightning and gusty winds may prevail over Andhra Pradesh, Kerala, Mahe, Tamil Nadu, Puducherry, Karaikal, Sub Himalayan West Bengal and Sikkim till tomorrow. Meanwhile, Konkan and Goa may experience hot and humid weather for the next two days.

**SHIVANG/ 1310 HRS**

**PARAS EP-II 03.10.2026**

**CRICKET - IND vs WI - TARGET**

**In Men's Cricket, India have set a target of 352 runs for the West Indies in the third and final ODI in Mullanpur, New Chandigarh. Opting to bat first, India made 351 for the loss of seven wickets in the allotted 50 overs. K.L. Rahul scored superb unbeaten 129 off 87. Rohit Sharma contributed 92 and Ruturaj Gaikwad scored 57.**

Anshul Kamboj made his ODI debut, while Nitish Reddy returned to the playing XI. Mohammed Siraj is also playing his first match of the series.

**In reply, West Indies were ______ for ______ in _____ overs.**

**when reports last came in.**

India are looking to complete a series whitewash against the West Indies. India lead the three-match series 2-0 after comfortable wins in the first two games. India won the opening ODI by eight wickets, with centuries from Shubman Gill and Virat Kohli. In the second ODI, India successfully chased 405, recording their highest-ever successful run chase in ODIs.

**<><><> SAP/CB/NET/1827 HRS.**